ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 4-3-2025 సమయం 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో ఈ ఉదయం కేంద్ర ఆహార , పౌర సరఫరాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషీతో సమావేశమై సుమారు 14 వందల కోట్ల రూపాయల ధాన్యం బకాయిలు విడుదల చేయాలని కోరారు.
2. రాష్ట్రంలోని మహిళా స్వయం సహాయక సంఘాలకు తెలంగాణ రోడ్డు రవాణ సంస్థ- ఆర్టీసీ అద్దె బస్సులు కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.
3. శ్రీశైలం ఎడమ గట్టు కాలువ సొరంగం లో చిక్కుకున్న ఎనిమిది మంది ఆచూకీ కోసం సొరంగంలో ఉన్న మట్టిని తొలగింపు , కన్వేయర్ బెల్టు పనులు , డీ–వాటరింగ్ పనులు వేగంగా కొనసాగుతున్నాయి.
4. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి.

-----------------------

**సీఎం-ఢిల్లీ టూర్**

న్యూఢిల్లీ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మంత్రి ఉత్తమ్ కుమార్ ఈ ఉదయం ఢిల్లీలో కేంద్ర ఆహార , పౌర సరఫరాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషీతో

రాష్ట్రంలో ధాన్యం సేకరణ , పౌర సరఫరాలకు సంబంధిం చిన అంశాలను చర్చించారు. ఈ అంశంలో మెరుగుదల కోసం విధానపర మైన మార్పులు అవసరమని సూచించారు. ఈ సందర్భంగా రాష్ట్రం నుంచి సేకరించిన ధాన్యం బకాయిలు 14 వందల 68.94 కోట్ల రూపాయలతో పాటు ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ యోజన కింద సరఫరా చేసిన బియ్యానికి సంబంధించిన 343.27 కోట్ల రూపాయల బకాయిలు కూడా విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే సీఎంఆర్ డెలివరీ గడువును పొడిగించాలని కోరారు.

**(పీఎస్)**

----------------------------

**అద్దె బస్సులు**

దేశంలోనే తొలిసారిగా మహిళా స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు రుణాలు ఇప్పించి వారి ద్వారా బస్సులను కొనుగోలు చేయించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా మహిళా సంఘాలకు తెలంగాణ రోడ్డు రవాణ సంస్థ-ఆర్టీసీ అద్దె బస్సులు కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తొలి విడతలో 150 మండల సమాఖ్యలకు 150 ఆర్టీసీ అద్దె బస్సులను కేటాయించింది. బస్సుల కొనుగోలు కోసం మహిళా సంఘాలకు ప్రభుత్వం బ్యాంకు గ్యారంటీ ఇవ్వనుంది.ఆ తర్వాత మిగిలిన మండల సమాఖ్యలకు 450 ఆర్టీసీ అద్దె బస్సులను అందించనుంది. ప్రతి నెల ఒక్కో బస్సుకు 77 వేల 220 రూపాలయ అద్దెను ఆర్టీసీ చెల్లిస్తోంది. మహిళా సంఘాలతో నడిచే ఆర్టీసీ అద్దె

బస్సులను సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ మైదానంలో జరిగే కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క్ , మంత్రులు ప్రారంభించనున్నారు.

**(పీఎస్)**

--------------------------

**SLBC సొరంగం - చర్యలు**

నాగర్‌కర్నూల్ జిల్లా దోమలపెంటలో శ్రీశైలం ఎడమ గట్టు కాలువ సొరంగం లో SLBC చిక్కుకున్న ఎనిమిది మంది ఆచూకీ కోసం 11వ రోజు అన్వేషణ కొనసాగుతోంది. SLBC సొరంగంలో ఉన్న మట్టిని తొలగించేందుకు, కన్వేయర్ బెల్టు పనులు, డీ– వాటరింగ్ ప్రక్రియ వేగంగా కొనసాగుతున్నాయి. ఆర్మీ , నేవీ, NDRF, SGRF, సింగరేణి లాంటి 11 సంస్థలకు సంబంధించిన బృందాలు సహాయక చర్యల్లో నిమగ్నమయ్యాయి. పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, చేపట్టాల్సిన చర్యలపై ప్రత్యేక అధికారుల సూచనలు తీసుకుంటూ బృందాలు ముందుకు సాగుతున్నాయి. సొరంగంలో మట్టి, బురద, కాంక్రీట్ శిథిలాలను తొలగించేందుకు అవసరమైన అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినయోగించడానికి పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటున్నారు. సొరంగంలోకి నీరు రాకుండా , ఇప్పటికే నిలువ ఉన్న నీటిని తొలగించే ప్రక్రియను వేగవంతం చేశారు. ఈరోజు సహాయక చర్యలను రాష్ట్ర అగ్నిమాపకశాక డీజీ నాగిరెడ్డి , నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ , జిల్లా ఎస్పీ వైభవ్ రఘునాథ్ , ఉన్నత అధికారులు పర్యవేక్షిస్తున్నారు.

**(PTC నాగర్‌కర్నూల్ జిల్లా)**

---------------------------------

**గల్ఫ్ సంస్మరణ సభ సీఎం**

గల్ఫ్ దేశాలలో మరణించిన కార్మికుల కుటుంబాలతో త్వరలో 'గల్ఫ్ అమరుల సంస్మరణ సభ' ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందని రాష్ట్ర మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ అనిల్ ఈరవత్రి ఒక ప్రకటనలో తెలిపారు. గల్ఫ్ మృతుల కుటుంబ సభ్యులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహపంక్తి భోజన కార్యక్రమంలో పాల్గొని వారికి భరోసా ఇవ్వనున్నారని చెప్పారు. విధి నిర్వహణలో మరణించిన వారి కి తెలంగాణ ప్రభుత్వం 5 లక్షల రూపాయల చొప్పున 4 కోట్ల 70 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా సొమ్ము వారి ఖాతాలకు ఈనెల ఒకటిన జమ చే సిందని, ఇది దేశ చరిత్రలోనే ప్రథమమని అనిల్ తెలిపారు. 'గల్ఫ్ అమరులు' గా స్మరించుకొని వారిని గౌరవించడం కోసం ముఖ్యమంత్రి ఈ 'గల్ఫ్ భరోసా' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు.

**(PN)**

-----------------------------

**పట్టభద్రుల ఓట్లను లెక్కింపు**

మెదక్, ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ పట్టభద్రుల శాసన మండలి ఎన్నిక ఓట్ల లెక్కింపు ప్రక్రియ సజావుగా కొనసాగుతుంది. కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలోని ఇండోర్ స్టేడియంలో నిన్న ఉదయం 8 గంటలకు ప్రారంభం అయిన లెక్కింపు ప్రక్రియలో మొదటగా మొత్తం నమోదైన 2 లక్షల 53 వేలకు పైగా ఓట్లను చెల్లుబాటు అయినవి , చెల్లుబాటు కానివి వేరు చేశారు. ఈ ప్రక్రియ

ఈ ఉదయం 11 గంటల 30 నిముషాల వరకు కొనసాగింది. ఇందులో మొత్తం 22 వేలకు పైగా చెల్లని ఓట్లు ఉన్నట్లు సమాచారం అందింది. అనంతరం మొత్తం 21 టేబుల్స్ లో 56 మంది అభ్యర్థుల మొదటి ప్రాధాన్యత ఓట్లను అధికారులు లెక్కిస్తున్నారు.

**(పిటిసి, కరీంనగర్)**

--------------------------------

**ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గా మల్క కొమురయ్య గెలుపు**

మెదక్, నిజామాబాద్ , కరీంనగర్, ఆదిలాబాద్ ఉపాధ్యాయ శాసన మండలి స్థానానికి జరిగిన ఎన్నికలో బీజేపీ బలపరిచిన అభ్యర్థి మల్క కొమురయ్య , ఉమ్మడి నల్గొండ-వరంగల్-ఖమ్మం ఉపాధ్యాయ నియోజకవర్గ శాసన మండలి స్థానంలో పీఆర్టీయూ టీఎస్ అభ్యర్థి పింగిళి శ్రీపాల్‌రెడ్డి విజయం సాధించారు. కొమురయ్యను ఎన్నికల రిటర్నింగ్ అధికారి పమెల సత్పతి విజేతగా ప్రకటించిన ధ్రువీకరణ పత్రం అందజేశారు. ఈ విజయంతో తనపై మరింత బాధ్యత పెరిగిందని, ఉపాధ్యాయుల సమస్యలను తీర్చే దిశగా క్రుషి చేస్తానని మల్క కొమురయ్య అన్నారు. నల్గొండ-వరంగల్-ఖమ్మం ఉపాధ్యాయ నియోజకవర్గ శాసన మండలి స్థానంలో పీఆర్టీయూ టీఎస్ అభ్యర్థి పింగిళి శ్రీపాల్‌రెడ్డి రెండో ప్రాధాన్య ఓట్ల లెక్కింపులో 13 వేల 969 ఓట్లు సాధించి గెలుపొందారు. యూటీఎఫ్ కు చెందిన సిటింగ్ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి రెండో స్థానంలో నిలిచారు.

**(పిటిసి, కరీంనగర్/ పీటీసీ నల్లగొండ)**

------------------------------

**మామునూరు ఎయిర్ పోర్ట్ -రైతుల ధర్నా**

వరంగల్ మామునూరు విమానాశ్రయ ఏర్పాటుతో భూములను కోల్పోనున్న నిర్వాసిత రైతులు ఆందోళన చేపట్టారు. ఈ రోజు నక్కలపల్లి , గుంటూరు పల్లి,నల్లకుంట గాడి పల్లికి చెందిన రైతులు మార్కెట్ ధరకు తగినట్టుగా పరిహారం ఇస్తేనే భూములు ఇస్తామని ఆందోళన చేశారు. తమ ఊరికి వచ్చే రోడ్డుకు ప్రత్యామ్నాయ రోడ్డు కావాలని వారు డిమాండ్ చేశారు. దాదాపు 200 మంది రైతులు ప్రతిపాదిత విమానాశ్రయ ప్రాంతంలో ఆందోళన చేపట్టారు. ఈ నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు మోహరించారు. రైతులు చేస్తున్న ధర్నాకు ఎటువంటి అనుమతి లేదని, ఆందోళన విరమించాలని పోలీసులు వారికి సూచిస్తున్నారు.

**(వరంగల్ జిల్లా పీటీసి)**

ఖమ్మం-పీహెచ్సీల అప్ గ్రేడ్

ఖమ్మం జిల్లాలో రెండు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాలుగా విస్తరిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వైద్య ఆరోగ్యశాఖకు చెందిన ఎర్రుపాలెం , ముదిగొండ PHCలను వైద్యవిధాన పరిషత్ పరిధిలోకి తీసుకువచ్చింది. 50 పడకల కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాలుగా విస్తరించే ఈ రెండు ఆసుత్రుల్లో సివిల్ పనులు , పరికరాల కోసం 44 కోట్ల రూపాయలు మంజూరు అయ్యాయని జిల్లా వైద్యశాఖ అధికారిని కళావతి భాయి ఈరోజు తెలిపారు.

(ఖమ్మం-పీటీసీ)

**సంగారెడ్డి- భేటీ బచావో షెడ్యూల్ సౌండ్ బైట్**

సంగారెడ్డి జిల్లాలో 'బేటి బచావో బేటి పడావో పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నట్టు జిల్లా అదనపు కలెక్టర్ కే మాధురి తెలిపారు. చదివిద్దాం అనే నినాదంతో చర్యలు చేపడుతున్నట్టు చెప్పారు.

**(సౌండ్ బైట్ అదనపు కలెక్టర్ కే మాధురి)**

**(SANGAREDDY. PTC)**

----------------------------

**యాదాద్రి-బ్రహోత్సవాలు**

రాష్ట్రంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. బ్రహ్మోత్సవాల నాలుగో రోజు నేడు వటపత్రశాయి అలంకారంలో స్వామి వారు భక్తులకు దర్శనమిచ్చాడు. స్వామి వారిని వివిధ రకాల పుష్పాలతో , వటపత్రాలతో అలంకరించి ఆలయ తిరు మాడవీధుల్లో సేవపై ఊరేగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ నెల 7వ తేదీన ఎదుర్కోలు , 8న తిరుకల్యాణం, 9న రథోత్సవం నిర్వహించనున్నారు.

**(పిటిసి, నల్లగొండ జిల్లా)**